శా. నానాదోహదసంస్క్రియాపరిలసన్నైపుణ్యసంయుక్తి ను
ద్యానాంతస్ఫుటవల్లికల్ వలె నవంధ్యశ్రీ విరాజిల్లఁ గా
నానాటం బరిపుష్టిఁ జెందె బిసినీనాళోల్లసద్వాలికా
నూనాంగంబులు చూడఁ జూడఁ జననీయుక్తోపచారంబులన్. 150

మ. అసితాబ్జేక్షణబాహువల్లరుల దుర్యం బైనమాసంబునం
గసుగందంగఁ జికిత్సకుం డిడినటీకా లుల్లసిల్లెం గదన్
బిసకాండంబుల హంసచంచునిహతుల్ వెల్గొందుచందంబునన్
బొసఁగం దీవలఁ గంటకక్షతము లొప్పుల్ మీఱుతీ రొప్పఁ గన్.

మ. అహహా! యాశిశుజన్మవర్షమున నన్యోన్యోపఘాతంబులన్
బహుబాధల్ బడువారు భూమిపతులం బాటింప కిచ్ఛాగతిన్
విహరింపం గఁ గడంగువారుఁ గరమున్ నిష్ప్రచ్ఛరంబుల్ హతా
న్నిహతుల్ హెచ్చఁ గ నేగువారు నగుచు న్నిర్విణ్ణు లై రెల్లరున్.

మ. సకలోర్వీతల మేలఁ జాలినభవిష్యద్రాజ్ఞి జన్మింపఁ గాఁ
బ్రకటం బొప్పఁగ నిట్టిశోభ ముదయింపన్ సాఁగె మున్మున్న గా
నకలంకాత్ములు తేజరిల్లుటకు ము న్నా నిట్టియిక్కట్లు పా
వకునిం గ్రమ్మ వె ధూమజాలములు పైపై జ్వాలకు న్మున్న గాన్.

ఉ. ఉన్నియతోడ బుష్పముల నొప్పు దలిర్పఁ గఁ జేసి తల్లి యా
కన్నె కలంకరింప నది గాంచి యకృత్రిమనిత్యదీప్తిసం
పన్నిధి యావసంతకుసుమంబునకుం గుసుమంబు లేల యం
చు న్నెలఁతల్ తదీయముఖచుంబనముం బొనరింత్రు నవ్వుచున్.

ఆ. అన్వసంతకుసుమ మామోదమును బెంపఁ
దత్పరైకవృత్తిఁ దవిలి యందు
వారిచిత్తభృంగ వరయుగళ మ్మొక్క-
క్షణముఁ బాసి యుండఁ జాల దయ్యె. 160

సీ. తండ్రియాజ్ఞాభూధవుఁడు నిరర్గళ
వృత్తిమై రాజ్యంబు నేలు చుండ
నతనిపరోక్షంబు నందుఁ బీతమునకుఁ
దనముగ్గు రన్నలు నొనరియుండ
వారికి సంతతి వరలె నేసియు నది
యేలిక యాటకుఁ జాలి యుండ
దైవయోగంబునఁ దనకునుఁ గొమరులు
బుట్టినవారలు పొసఁగి యుండ
గీ. నౌర యొద్వర్డు తనకూఁతు నాప్తులకును
జూపు నింగ్లండురాణి యంచును ముదమున
నిన్నిసోపానములు దాటి యున్నతపద
మొందు నని యెంచు నే దైవయోగ మెటులో. 161

ఆ. వేఁడి యింత సోఁకి వాడు సూపక యుండఁ
బలువురికరములను నలఁగ కుండఁ
గరువలి యును దాఁకి పరువంబు జెడ కుండ
నెసఁగె నవ్వసంతకుసుమ మెలమి. 162

క. ఒకయుపమాత గవాక్ష
మ్మొకడ నల్జ్గాఁడ్రినన్ సముత్సుకమున నె
త్తికొని వినోదంబునకై
యొకప్రాఙ్గణ సంచరించు చుండఁగ నంతన్. 163

శా. బాలుం డొక్కరుఁ డొక్కపక్షి నెడలం బారం గడబ్బాటుగా
నాలోకించి తుపాకివ్రేటు గురి సేయం దప్పి విక్టోరియా
ఫాలప్రాంతము నొత్తి పోయినక్రియం బారెం దదాకస్మికా
భీలత్వంబున ఘూల్లు మం చటజనుల్ భీతిల్లి రొక్కుమ్మడిన్. 164

గీ. అట్టియాపద యాసన్నమై తొలఁగుట
నామె చిరజీవిని యనంగ ననువు పడియె
నాపదలఁ బట్టి పడగెంటు నాయమ నను మ
నెల్లవారలుఁ బల్కుట కల్లయగునె. 165

క. అవ్వేఁటకానిఁ గొందఱు
చివ్వన నెడ్వడ్డచెంతఁ జేర్చఁ గ నతఁడున్
దవ్వుల కేగఁ గ నలెఁ గా
కివ్విధమునఁ జేయ వచ్చు నే యని విడచెన్. 166

ఉ. ప్రాణసమానయైన తనపట్టికి జీవితమున్ హరింప నా
హాని యొనర్పఁ గాఁ గడఁగునంతటిబాలిశు నొవ్వ నాడఁ గా
నైనఁ దలంప కూరక యె యన్నినయంతటిసాధు వృందము నే
యానరవర్యసచ్చరిత మాతని కే తగుఁ గాక యొంచఁ గన్. 167

ఉ. ఎన్నఁగఁ గోరుచుట్టుపయి నే పడె రోకఁటిదెబ్బ యన్న య
ట్లన్న యుఁ జెల్లెలున్ శిశువు నన్నగరంబును జెందునాఁడె యా
పన్నత నొందె రాజ్యపదపాలుఁడు మూఁడవజార్జి యక్కటా !
యన్నిసు వెన్నికష్టముల నందఁ దగె న్నెల లేదు దాఁటఁగన్. 178

వ. ఇట్లలగ్జాండ్రినా విక్టోరియా బాలికకుం దండ్రి తాతలు నామమాత్రశేషు లౌటం జేసి మాతులుం డయిన లియోపాల్డు తన చెల్లెలిం గోడలిం గ్లేర్మొంటు నాఁ బరఁగుతనవీఁటికి నప్పు డప్పుడు గొంపోవుచుం దనవిత్తంబు నం దించించుక వారలకుం బుచ్చుచుఁ దన కార్యంబు లందు ముప్వంతుగా వారి యోగక్షేమంబు లరయుట యె ప్రధానంబు జేసికొని జాగరూకుం డై యుండె నంత. 179

ఉ. మెండుగ భూరిసంపదల మేటి యనం దనరారి చూడఁగ
న్పండువ యౌసిరిం దనరి బ్రన్స్వికువంశపురాజధాని యిం
గ్లండున కెన్నఁ గాఁ దగినలాంఛన మై విలసిల్లు నెంత యున్
లండనునామధేయమున లక్ష్మి నసించెడుతెల్లదమ్మి నాన్. 180

సీ. ఆపురంబున నుంకు గోపురంబులు లక్ష్మి
కాపురం బున్నట్టి లేపుఁజూపు
నావీఁట దనరుపవనీవాటములు పూల
చే వాటమగు నొప్పుచేత నొప్పు
నాపట్టణంబునఁ జూపట్టుఁగడిమికిఁ
జేపట్టు గా మించు సేన లెలమి
నానగరంబునఁ గానఁగ రాఁ డొకఁ
డైన గరా సెంత యారసినను

ఉ. అయ్యెడ బాలికామణివయస్యలు తజ్జనయిత్రిచెంతకున్
నెయ్య మెలర్ప వచ్చి యతినిర్మలవాక్పటిమంబు మీఱఁ గా
నొయ్యన నామె నేకతము నుండఁ గ వేఁడి ముఖాంబుజంబులం
దియ్యనిమందహాసరుచి తేటలు గుల్క వచించి రీగతిన్. 10

ఉ. నీవు నెఱుంగ రానికరణీయము గల్గు నెయ్యైన మైత్రి యీ
త్రోవకుఁ ద్రోసె మమ్ము నెటితోవిను మింతవెడంగుపల్కు నీ
తో విపరింతు మిప్డు మనతొయ్యలి మేన జనించెఁ గ్రొవ్విరిం
దావియుఁ బోలె జవ్వనము దగ్గఱవారు ప్రమోద మందఁగన్. 11

క. ఇలలో వసంతకుసుమము
దలఁపఁ గ వల పొందుఁ గా దె తారుణ్యమునన్
వలరాజు గుటికిఁ దార్చిన
బలితం బగుములికి యనఁ గ వల దే దానిన్. 12

చ. కలకల లాడుచుం జెలిమికత్తెలచెంగట స్వైరవృత్తితోఁ
బలుకుచు నుండు మ న్నిపుడు వాతెరచెంగటివాక్య మంతలో
నిలుపుచు సంశయాకులితనేత్రము లించుక వంచి యే మొకో
తలఁపఁ దొడంగు నవ్వయసుతవ్వ గదా యది బాల నేమ నన్. 13

మ. తనలోఁ దా నె యొకింత నవ్వుకొని యంతం బర్వు వ్రీడాభరం
బున లోలోపల సందియంబును గొనున్ మున్ బేడ్లికిం దార్చి యుం
చినయాబొమ్మలపెండ్లి సేయుతలఁపుల్ జిత్తంబునం గల్గి యుం
గొనుఁ దా నొల్లమి స్వోపయామవిధికోర్కుల్ దెల్ప మాశంకచేన్.

ఉ. రా జపరావనీధ్ర శిఖరంబునఁ గాలనిబద్ధుఁ డౌచు స
త్తేజము వాసి వ్రాలెఁ బరిదీపితసర్వదిగంతరాళ మై
రాజిలుభానుమూర్తి తిమి రంబుల నెల్ల నడంగఁ ద్రొక్కి యు
ర్వీజనమానసంబు లల రించుచుఁ బూర్వనగంబు నెక్కెడున్. 58

క. కుముదాకర మివ్వేళం
బ్రమోదమును బాసి నిష్ఠుర న్మూర్ఛిల్లెన్
సముదితవికాసవిలస
త్కమల యగుచు నెల్లయెడలఁ గమలిని యొప్పెన్. 59

క. పరిణామజీర్ణ మగుచుం
జరమదశం జెందె రాత్రి సమయం బిదె వా
సరలక్ష్మి యలరు నిఁక ని
ద్దురఁ జెందఁగఁ దగు నె నీకుఁ దోయజవదనా. 60

వ. ఇక్కరణి నక్కాణించు నెడ నక్కాంతామణి నిజమానసంబు నిరు
పాధులు గాఁ జేసి యొక్కటం .దద్వచనంబు లాలింపుచు నొక్క
ట నిట్లని వితర్కించె. 61

ఉ. ఈనిశవేళ వీర లిటకేగుట యేమి ప్రసుప్త నైననన్
బూనిక రాజకార్యభరమున్ వినుపింపఁ గ లేపు టేమి యా
పై నిటు ప్రస్తుతార్థమును బల్కక యీపెరత్రోవ యేమి యొ
ద్దాని వినంగ నుంటి నొకదా మది తల్లడ మందె నీయెడన్. 62

ఉ. జానువు లుర్వి మోపి కర సారసయుగ్మము దోయిలించుచున్
ధ్యానపరాయణుం డగుచు నాతఁడు సర్వజగన్నిదానమా
మానసమండలంబు నన మానవినష్టతిమాన్యగప్రవృత్తి యై
మానసరాజ్ఞి యేలుట కమందకృపామతిఁ దోఁడు సేయుమా. 73

గీ. అనుచు నెడఁ బదీయబింబంబులనఁగి నతని
వెంబడి నె దేవునికి నందనంబుఁ జేసి
లేచి తత్పత్త్యులు ను దోయి లించి యున్న
హస్తములు వేఱు సేయక యామె కనిరి. 74

శా. నీకై దేవుని మేము వేఁడికొనుట ల్నిశ్రేయముం గోరుటల్
మాకున్ మే లొనఁగూర్చి నీవు మముఁ బెంపం గోర్కెచేఁ గాకనీ
లోకల్యాణి మహోపకారకృతి గా దుర్వీజము ల్నిల్పి త
త్ప్రాకట్యంబున కుద్యమించుట ఫలేప్సాహేతుకం బే కదా. 75

మ. అనినన్ ధీరమనస్కుఁ డై కలదు దయ్యం బందు సర్వంసహా
ననరీతి న్వ్వడి యర్థాగౌరవముతో వారిం దగం బుచ్చి యిం
దను రూపం బగు కార్య మియ్యది యటం చాత్మ న్నిరూపించి లే
ఖను వ్రాసె న్స్వపితృస్వభామినికి శోకవ్యాకులత్వం బెఱన్. 76

వ. అనియెట్లంటేని. 77

శా. ఓతల్లీ యెడిలెయ్యురాణి నిను నే సోదార్యఁ గా నెంచుచుం
బైతృవ్యాదిరదూర నౌట విగిళద్బాష్పాక్షి నై వ్రాయుచో
నేతాదృగ్దశ నీవు పీడుమనఁ గా నెట్లోను సర్వజ్ఞ వో
నీతో నట్టిగ నైనఁ జెప్పుటకుఁగా నే నెంతదానం జుమీ. 78

ఉ. వావిరిఁ బార్లమెంటుసభవారివినిశ్చలబుద్ధిసంపదన్
భావుకయుక్త మా ప్రకృతిభక్తి యు రక్తి భవత్కృతంబు లౌ
దీనన లెన్నఁ డేని యు మది న్మఱి పొందక విశ్వసించెదం
గావుత నెల్లవారల సుఖంబును శక్తికొలందిఁ బెంచెదన్. 93

శా. యోగక్షేమములం గనుంగొనఁ గఁ గ న్నుంతుం బ్రజాసంఘముం
దాగస్కారుల సత్యాసక్తుల వర్ణాప్రక్రియం ద్రిప్పుదుం
బ్రాగల్భ్యంబును జూపుదాన నిది ముమ్మారు న్వచింతుం జుఁడీ
వాగాటోపము గాదు సత్య మనుచు న్వాక్రుచ్చిన న్సభ్యులున్. 94

ఉ. ఆనరపాలికామణికి హస్తయుగంబులు మౌళి నంటఁ గా
జానువు లుర్వి ముట్టఁ గొన సాఁగిలి మొక్కి రనుక్రమంబు గా
నానతవైరివీరమకుటాంచితపాదసరోజయుగ్మ వై
యీనిఖిలక్షమాతలము నేలెద వీ వని తెల్పుచాడ్పునన్. 95

క. ఆసంఘమువా రీగతి
బాసల నొనరించి రాజభక్తిఁ దెలుపు మం
బో సాఁగి రొక్క రొక్క రె
మోసం బొసఁగకు మటంచు మ్రొక్కుచు దేవున్. 96

చ. తనపినతండ్రు లప్పుడినధర్మముచే శపథోక్తిపూర్వకం
దనము లొనర్ప రాజ్ఞి యుఁ బదంపడి ప్రత్యభివందనక్రియా
వినమితశీర్ష యగాచు మది బెగ్గిలి మైఁ బులక ల్వహించె సం
దనములు పండసీయు లిడినం జలియింపక యుండ శక్య మే. 97

చ. అసమసమంబు గాఁ బ్రజల నాదృతి మీఱఁగ దీర్ఘకాలముం
బస దనరార సౌఖ్యపరిపాలన మీ వొనరింప వారు వి
శ్వసనము రాజభక్తి యును బ్రత్యుపకారముఁ గాఁ గఁ జూప నిం
పెసఁగఁగ నుండు నంచు మది నిచ్ఛ వహించుచు నుంటి నెంతయున్.

ఆ. బానునగరి నుండ్రు మేనమామతనూజు
లని తలంచు చుండు మప్పు డప్పు
డుల్లమందు నిడుము తొల్లింటిప్రణయంబు
ననుచుఁ గోరి యుంటి నర్వ్హ మగుట. 124

ఉ. నీపయి నిల్చె మామదులు నిశ్చయ మింకను బెక్కు వ్రాయుచు
న్నీపని కంతరాయ మిడ నేరను గానఁ గలంబు నింతతో
నాపెద నిల్లు సేవకుఁడు నాప్తవిధేయుఁడు నాలుబ ర్టటం
చాపినరాణికిం బనిచె నంపినయాప్రియలేఖఁ జూచుచున్. 125

చ. పలుమఱుఁ గంట నద్దు నగు బాష్పము లుప్పతిలం గ నొత్తుఁబెన్
పులకలు గ్రమ్మ మేనిపయిఁ బుట్టముఁ జేర్చును జెంత నెవ్వరేఁ
గల రని దిక్కు లారయును గద్గదవాక్కుల దేవు వేఁడు ని
శ్చలమతి నయ్యెడం గుసుమసాయకుఁడు న్వడివేసె మీసముల్.

ఆ. అప్పు డపుడు పరిణయంబునకై మేన
మామ కమ్మ వ్రాయ నామె యెంచి
పంచవింశవర్ష పర్యంతమును నల
దనుచు మారుకమ్మ ననుచు నుండె. 127

శా. సంతోషంబునఁ బుచ్చితిం దొలిదశన్ స్వైరస్థితిన్ నాకు నే
డెంతే ప్రేమము గల్గుమానవులయం దెన్నెష్టు దక్కెంగ న
త్యంతం బెల్లరు దూర మైరి గద నాయం దుండునీప్రీతి నో
కాంతా యీగతి నుంతు వేని మరతుం గా దే మదీయాప్తులన్. 40

మ. అనినం దేవి యుఁ జింత సేసె మది నాకై మత్ప్రియుం డక్కటా
జననిం దండ్రిని సోదరాదుల స్వదేశంబున్ విడెం గాన నీ
తనికై జాలి జనించె నాకు నిపు డాత్మన్ దేవుఁ డెల్లప్పుడున్
నను నేతత్ప్రియసమ్యగాచరణచింతన్ ధన్య గాఁ జేయుతన్. 41

ఉ. శక్తికొలంది నాప్రియుని సౌఖ్యము లోపము జెంద కుండ నా
సక్తి పహింతు నంచు దినచర్య లిఖించి సతీలలామ మ
య్యుక్తికి వ్యత్యయం బొదవ కుండఁగ నాత్మసుఖంబు నెంచ కే
భక్తిని యత్నమున్ సలిపె భర్తృసుఖంబునకై త్రిశుద్ధి గన్. 42

ఉ. ఏలిక గైనయట్టితన కెట్లఁటు గౌరవ మాత్మభర్తకున్
మేలుగఁ గల్గ నేర్పరచె మించినరాగము తోడ వార లీ
లీల మనోవిభేదములు లేక మిథఃప్రణయప్రచారముల్
దూలక నాఁడునాఁటగురితోఁ గవ గూడిరి సమ్మదస్థితిన్. 43

సీ. ఆరాణి రథమున నరుగు చుండె ననంగ
భర్తతో ననుమాటఁ బలుక నేల
యామె యింపుగ నాట లాడు చుండె ననంగ
నాల్బట్టతోఁ గూడ ననఁగ నేల

మ. అకటా యన్వరదంపతుల్ దమకు నత్యాసన్న మానార్తిఁ గా
నక యయ్యోఁట నిజోపయామదినసానందోత్సవంబుల్ సము
త్సుకులై చేసి రెఱుంగ శక్య మగు నే దుర్దైవకృత్యంబు ని
వ్వికలత్వం బొనరించువాఁడహో లతిప్రేమంబు నీ నేటికిన్. 157

సీ. అతిగుణశాలి యానాత్మేశుఁ బాసిన
నెవ్వగ కాయము నిలయ మయ్యెఁ
ప్రజలసంతాపంబుఁ బాపుకర్జంబున
జాగరూకత గల్గి సంచరించె
ఖనిజముల్ ద్రవ్వెడు మనుజశతద్వయం
బం దొకపెట్టు గా నడఁగి పోవ
వారికళత్రాదిబంధుజనంబుల
రావించి సాంత్వవాగ్రచన మీఱఁ

గీ. దత్తరుచితంబులైనవిత్తంబు లొసఁగె
భర్తృవిరహంబు గలనెల బాయ కుండఁ
దనదుదుస్తరశోకంబుఁ దడవ దయ్యె
నార శ్రీరాజ్ఞి గుణరాశి యనఁగ నల దె. 158

చ. ఇలు వెడలంగ లేక చిర మేకత ముండి యు రాజకార్యముల్
గలఁతపడంగ నీక యొసకంబునఁ జేయుచు జ్యేష్ఠపుత్త్రి పెం
డిలి యగుచుండునప్పుడు గడిందివిషణ్ణత దేశకంబునం
దల యొకయింత వంచికొని దవ్వగ నుండెను రాజ్ఞి యొక్కచోన్.

ఉ. దేవునిసత్కృపన్ స్మరల దేశము నెమ్మది నొంది యుండ హిం
దూవరదేశసంస్థితజనుల్ సుఖియించునుపనుల్ రచించి లా
భావహమైనమార్గమున నందఱి నేలఁగ భూరిశక్తి మా
కీవుత సర్వశక్తుఁ డగు నీశ్వరుఁ డంచును మ్రొక్కి వేఁడెదన్. 184

క. ఈరీతిం దనయుద్యమ
మారాజ్ఞి సమస్తజనులు నానందింపన్
ధీరత బ్రకటింపఁగ విను
వా రామెం బొగడి రధికవాగ్వైఖరులన్. 185

శా. హిందూస్థానమునం దొకప్పుడు నుము న్నెన్నండు లేనట్టిక
ళ్యాందం బొప్పఁగ ఢిల్లిలో జరిగె మేలై డెబ్బదేడేఁటియం
దిం దానం బ్రకటించె లిట్టనను మంత్రిశ్రేష్ఠుఁ డారాజ్ఞికిన్
హిందూదేశపుచక్రవర్తిని యనన్ హెచ్చైన పేరబ్బుటన్. 186

చ ఎనబదియేడుసంఖ్యగలయేఁటను దొంబదియేడువత్సరం
బున వరరాజ్ఞి రాజ్యమును బొందినయేఁబదియవ్వదేఁడు లో
టను బహుళోత్సవంబులు కడంగి యొనర్చిరి హిందువుల్ మహీ
జనహితధర్మకార్యములు సల్పిరి యెల్లెడ రాణిపేరటన్. 187

గీ. అట్టిరెండవయుత్సవమందు నెల్ల
వనెడురాట్ప్రతినిధి నిఖిలావనీశు
లున్న సిమ్లానగరసభ నెన్ని మెచ్చె
రాణిసౌభాగ్యప్రస్తుత్తులు రాజ్యకృతులు. 188

క. నీవే రే మని యడుగుచు
దాపునకుం జనుచుఁ బూలదండ గళమునం
ద్రాపించి తనకరంబుల
ప్రాపయ్యెన్ వారిమంచిభాగ్యంబులకున్. 276

చ. అవనిపనేత్రి కిట్లు విజయం బొదవం గఁ బ్రిటోరియామహో
త్సవ మతిరమ్య మాచు వసుధాస్థలి నెల్లెడ సాఁగె దాని దా
నవనవచిత్రచిత్రపరిణాహగతుల్ వివరించి చెప్పఁ గా
నవుఁ గద నూరువత్సరము లంతటిచాతురి గల్గె నేని యున్. 277

మ. అధికైశ్వర్యముఁ గీర్తిసంపద యు సమ్యగ్జ్ఞానసంపత్తి యున్
బుధవర్గంబులు వేయినోళ్ళఁ బొగడం బొల్పొంది సద్వైఖరిన్
వ్యధ లెల్లం దొలఁగించి భూమిజనులన్ న్యాయంబునం బ్రోచుచు
న్విధుతారచ్ఛట యైనరాడ్రమణి యుర్విన్ సత్ప్రతిష్ఠం గనున్.

శా. పాడిం దప్పక భూమిధారణమహాభారంబునన్ రాజ్ఞికిన్
దోడై యామె నిదేశముల్ నడపుచున్ స్తుత్యప్రభావాఢ్యుఁ డా
గ్లాడుస్టన్ సమభిఖ్యమంత్రి యిలాలోకంబున్ విధిప్రేరణన్
వీడెన్ లోకము నెల్ల నంధతమసావిష్టంబుఁ గావించుచున్. 279

వ. అట్టి యతి దుస్సహం బగు వార్త నాకర్ణించి య ద్దేవి యిట్లనియె.

ఉ. నాపినప్రాయ మందు నొకనాఁ డొక చల్లని ప్రొద్దువేళ ఘం
టాపథ మందు స్వైరగమనం బొనరించుచు నుండ వృద్ధ యౌ
తాపసి యోర్తు నాదు కరతామరసంబును జూచి తల్లిరో
భూపరిపాలనక్షమతఁ బొల్చెద వీ వొనరించు సర్వలో
కోపకృతిం బ్రసిద్ధ మయి యొప్పును దత్సమయంబు భూమిలోన్.

